క్లుప్తంగా

క్షయ రోగులకు పోషకాహారం

చాగల్లు: బ్రాహ్మణగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి కె.నిశిత మాట్లాడుతూ క్షయవ్యాధి అనుమానితులు స్థానిక హెల్త్ క్లినిక్‌లకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ పోతురాజు, వైద్య సిబ్బంది పద్మ, సారమ్మ, ఎం.రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీ



వద్లూరు హెల్త్ వెల్ నెస్ సెంటర్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్య టాస్క్‌ఫోర్స్ సభ్యులు

ఉండ్రాజవరం: మండలంలోని వద్లూరు సచివాలయంలోని హెల్త్ వెల్ నెస్ సెంటర్‌లో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ (డీపీఎంవో) డాక్టర్ అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గణాంక శాఖాధికారి కుమారస్వామి, డీపీహెచ్ఎన్‌వో వసంతలక్ష్మి, డీపీవో సంధ్యారెడ్డి, డేటా మేనేజర్ రామకృష్ణతో కూడిన బృందం ఈ గ్రామంలోని గర్భిణుల ఎంసీపీ కార్డులు, పిల్లల టీకాల నమోదు రిజిస్టర్‌లను పరిశీలించారు. 19 ఏళ్ల వయస్సు వారికి హెచ్‌బీ పరీక్షలు నిర్వహించి, పాత రికార్డులతో పోల్చి చూశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ పీహెచ్ఎన్ కె.కుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు జున్నూరి శ్రీనివాసు, నాగమణి, బ్రహ్మానందం, హెల్త్ అసిస్టెంట్లు రజని, సుబ్రహ్మణ్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ గవర్నర్ రావూరి సుబ్బారావు

నిడదవోలు: రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ శాఖ సేవలు అభినందనీయమని రోటరీ- 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు అన్నారు. గవర్నర్ విజిట్‌లో భాగంగా పట్టణంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు క్రీడాదుస్తులు, సర్టిఫికెట్లు అందజేశారు. మండలంలోని తిమ్మరాజుపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఆ గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్ గౌడ్, సీహెచ్ సుబ్రహ్మణ్యం, బండి గోపాలకృష్ణ, బూరుగుపల్లి సత్యనారాయణ, బీఎస్‌వీ ప్రసాద్, ముళ్లపూడి వెంకట్రావు, మాచర్ల మధుసూదనరావు, చైన్లు రాజా, హెచ్‌ఎం సీహెచ్ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన

దేవరపల్లి: దేవరపల్లిలోని గ్రామ సచివాలయం -3 వద్ద నిర్మించే బీసీ కమ్యూనిటీ భవనానికి శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకుస్థాపన చేస్తారని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మునిసిపల్ కార్మికుల సమ్మె నోటీసు

కొవ్వూరు: ఈ నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తాము సమ్మెకు దిగుతున్నట్లు మునిసిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు స్పష్టం చేశారు. తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు సమ్మెకు దిగుతున్నారు. ఈ మేరకు శుక్రవారం కార్మిక సంఘ నాయకులు కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్‌కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మునిసిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సంఘం నాయకులు పూజారి వాసు, వడ్డాది శ్యామ్, మీసాల జ్యోతి, చిట్టిబత్తుల రాజేంద్ర, మీసాల వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ఎంయూ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే

కొవ్వూరు: డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కార్మికులు జేబులకు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. చిన్నచిన్న కేసుల్లో ఉద్యోగులపై శిక్ష సాధింపులను నిలుపుదల చేయాలని, ఈపీఎస్ లేదంటే సీపీఎస్‌కు ఆప్షన్ ఎప్పుడైనా ఇచ్చుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకే..



ఖండవల్లి ఉన్నత పాఠశాల్లో ట్యాబ్‌లు పొందిన ఎనిమిదో తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ఖండవల్లిలో 75 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పెరవలి: పేద విద్యార్థులకు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి, వారికి మంచి భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని ఖండవల్లి ఉన్నత పాఠశాల్లో శుక్రవారం 75 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థినీ గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం డిజిటల్ విధానంలో పాఠ్యాంశాల బోధన చేపట్టిందన్నారు. నియోజకవర్గంలోని 33 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 1973 మంది 8వ తరగతి విద్యార్థులకు, వారికి పాఠ్యాంశాలు బోధించే 272 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు. పెరవలి మండలంలో 619 ట్యాబ్‌లు అందిస్తున్నామని తెలిపారు.

ప్రారంభోత్సవాలు, ఇళ్ల పట్టాల పంపిణీ

అనంతరం ఖండవల్లి గ్రామంలో రూ.48.50 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.7.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. అలాగే ఖండవల్లి పంచాయతీ పరిధిలోని 286 మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. నిడదవోలు నియోజకవర్గంలో 11,885 మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఖండవల్లి పంచాయతీ పరిధిలోని ఒక్క పేదవాడికైనా సెంటు స్థలం అయినా ఇచ్చారా? అంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఈ గ్రామంలో ఇప్పటి వరకూ 12 ఎకరాల్లో 515 మంది పేదలకు నివాస పట్టాలు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్ పులిదండి నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు బొకే వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు కుసుమే సూరిబాబు పార్టీ నాయకులు కంద వెంకన్న, చిన్నబాబు, నాగు, జగదీష్, గోవిందు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం



మోర్తలో మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేరువ చేయడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని మోర్త పంచాయతీ పరిధిలోని కొత్తపేట, రజకుల పేటలలో సర్పంచ్ చిటికెన సుజని ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే బ్రోచర్లు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. గత నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామంలోని సమస్యలు తనకు తెలుసునని, గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాల్లో మహిళలను భాగస్వాములను చేశామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర, ఎంపీటీసీ- 1 జానీ నాగలక్ష్మి, ఎంపీటీసీ- 2 వెలిగట్ల రాణి, ఉప సర్పంచ్ దాపర్తి రాం సందీప్, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిటికెన సూరిబాబు, పోలిశెట్టి బోస్, అక్కిశెట్టి వీరేశ్వరరావు, కట్టా సత్యనారాయణ, జొన్నా జయ ఆంజనేయులు, జుత్తిగ పాపారావు, నరమామిడి త్రినాథ్, ఎం.చంద్రయ్య పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు దాతల సాయం



బాధితులకు నిత్యావసరాలు, వంట పాత్రలు అందిస్తున్న మానవత సంస్థ సభ్యులు

నల్లజర్ల: అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన స్థానిక ఎస్ఆర్‌కే కళాశాల వెనుక కాలనీ బాధితులకు పలువురు అండగా నిలిచారు. గురువారం రాత్రి ఇక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మానవత సంస్థ మండల శాఖ ఆయా కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరుకులు, వంట పాత్రలు, నీళ్ల టిన్నులు, చాపలు తదితర రూ.15 వేల విలువైన సామగ్రి అందించింది. ఒక్కో కుటుంబానికి రూ.వెయ్యి చొప్పున నగదు సాయం కూడా చేశారు. గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదేశాల మేరకు నల్లజర్ల సర్పంచ్ పల్లి జ్యోతి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు భోజన ఏర్పాట్లతో పాటు అప్పటికప్పుడు దుప్పట్లు కూడా అందించారు. శుక్రవారం ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన ఏర్పాట్లను సర్పంచ్ భర్త పల్లి సుబ్బారావు చేశారు. కాలిపోయిన శిథిలాలను జేసీబీ సాయంతో తొలగించి తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే దూబచర్లకు చెందిన బూరుగుపల్లి వెంకటేశ్వరరావు బాధితులకు వాటర్ టిన్నులు అందజేశారు. కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణ, మండల శాఖ చైర్మన్ భోగవల్లి వెంకట సుబ్బారావు, మద్దిపాటి ప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు ఐడీపీ అప్పారావు, కార్యదర్శి ఉప్పాడ కామేశ్వరరావు, గుండు త్రినాథరావు, నందం రాజేంద్రప్రసాద్, దావులూరి చిరంజీవి, పాతూరి సత్యనారాయణ, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, దాపర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా గణిత దినోత్సవం



కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో హైస్కూల్లో 1729 ఆకృతిలో మానవహారంగా విద్యార్థులు



నల్లజర్ల మండలం తూర్పుచోడవరం జెడ్పీ హైస్కూల్లో ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు

కొవ్వూరు: శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఐ.పంగిడి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 1729, విలువ 22/7 సంఖ్యల ఆకృతిలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థినులకు గణితం ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం మంకిన రామారావు, గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని రాగోలపల్లి ప్రాథమిక పాఠశాల్లో హెచ్‌ఎం దుర్గారావు ఆధ్వర్యంలోను, తాళ్లపూడిలోని శ్రీవిజేత హైస్కూల్లోను రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు జేవీ ప్రమోద్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని తూర్పు చోడవరం జెడ్పీ హైస్కూల్లో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వి.జ్వాలా చంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణిత బోధనోపకరణాలతో విద్యార్థులు వివిధ రకాల నమూనాలు ప్రదర్శించారు. సహజ, సరి, బేసి సంఖ్యలు, మ్యాజిక్ సేవర్స్, 2 డీ, 3 డీ నమూనాలు, త్రికోణ మితీయ ప్రమేయ విలువలు, ట్రిగ్నోమెట్రీ, పైథాగరస్ థీరం, సర్ఫేస్ ఏరియాస్, వాల్యూమ్స్, ట్రైఫ్ ఆఫ్ ట్రైయాంగిల్, రేఖా చిత్రాలు, త్రి మితీయ ఆకారాలు తదితర చార్టులు, నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, డ్యాన్స్, ముగ్గులు వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: కాల్ధారి ప్రాథమిక పాఠశాల-3లో ఎంఈఓ-1 సక్సేనారాజు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి కుసుమ తయారు చేసిన పలు రకాల గణిత బోధనోపకరణాలను, అనేక చార్టులను ప్రదర్శించారు.

సంక్షేమ ప్రదాతకే మళ్లీ పట్టం కడదాం

- వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి
- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్

నిడదవోలు: సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాలుగో వార్డులో శుక్రవారం ఆమె వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, వార్డు ఇన్‌చార్జి గంగుల గోపీ యాదవ్, వార్డ్ సచివాలయ కన్వీనర్ గుర్రాల నాగమణి, జేఏసీ పట్టణ కన్వీనర్ షేక్ ఖాన్ బాషా, నాయకులు గుడ్ల సతీష్, ఆడపా ఏడుకొండలు, బిర్రె రామకష్ణ, పాలిరెడ్డి విజయ్, గృహ సారథులు పాల్గొన్నారు.



నిడదవోలు నాలుగో వార్డులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, నాయకులు

కలవలపల్లిలో..

చాగల్లు: కలవలపల్లి-1 సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వై ఏపీ నీడ్స్ బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుల ఇళ్ల వద్ద జెండాలను ఎగురవేసి పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గూడపాటి శివ, పార్టీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి రామచంద్రరావు, ఏఎంసీ డైరెక్టర్ అయినం నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పి.సింహాద్రి, సర్పంచ్ ఆకుల లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ముళ్లపూడి గంగాభవాని, చాపల రాధ, బండి అశోక్‌బాబు, చిలీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చాగల్లు మండలం కలవలపల్లిలో వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' లో పాల్గొనాలి



తాళ్లపూడిలో ఆడుదాం ఆంధ్రా కిట్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ పోసిరాజు తదితరులు

తాళ్లపూడి: గ్రామస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు అన్నారు. మండలంలోని పలు సచివాలయాల్లో శుక్రవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను ప్రారంభించారు. స్థానిక మండల పరషత్ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు ఈ కిట్లను ప్రారంభించారు. పంచాయతీలకు విడుదలైన క్రీడా సామగ్రిని అందజేశారు. ఎంపీడీవో వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకుడు యాళ్ల బాబురావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దేవం సచివాలయంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తాళ్లపూడి సచివాలయం వద్ద నిర్వహించిన సర్పంచ్ నక్కా అనురాధ, చిట్టి బాబు పాల్గొన్నారు.

కొవ్వూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం కాపవరం సచివాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ విద్యార్థులకు క్రీడా కిట్లు అందజేశారు. ఒక క్రికెట్టు కిట్, రెండు వాలీబాల్ కిట్లు, మూడు హాకీ కిట్లు సచివాలయానికి అందినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోటా ప్రసాద్, వలంటీర్లు, పాల్గొన్నారు.

నేడు మండల స్థాయిలో 1కే రన్

నల్లజర్ల: ఆడుదాం ఆంధ్రా పేరిట ఈనెల 26 నుంచి అన్ని సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రీడా పోటీలకు సన్నాహకంగా శనివారం మండల స్థాయిలో 1కే రన్, నియోజకవర్గ స్థాయిలో 2కే రన్ నిర్వహించాలని పీడీలు, పీఈటీలను ఎంపీడీఓ రాజశేఖర్ కోరారు.

జాబ్ మేళాలో 31 మందికి ఉద్యోగాలు

నిడదవోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎస్వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు 31 మంది ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాధికారి ఎం.కొండలరావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 11 కంపెనీల ప్రతినిధులు 223 మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. వారిలో వివిధ ఉద్యోగాలకు 31 మంది ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరీష్ చంద్రప్రసాద్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.